01ATP17F_01ATP17F.qxd 17-06-2024 PM 11:40 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 18 జూన్ 2024 | పేజీలు : 04


# చంద్రబాబు పాలనలో రాష్ట్రానికి స్వర్ణయుగం

- రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి పయ్యావుల కేశవ్
- గుత్తి శివారులో మంత్రి కేశవ్‌కు ఘనస్వాగతం



మంత్రి కేశవ్‌కు గజమాలతో స్వాగతం పలుకుతున్న దృశ్యం



గుత్తిలో మంత్రి కేశవ్ రోడ్‌షో నిర్వహిస్తున్న దృశ్యం

**గుత్తి, జూన్ 17 ప్రభాతవార్త**

రాష్ట్రానికి పట్టిన జగన్ పీడ వదిలిందని చంద్రబాబు హయాంలో రాష్ట్రానికి స్వర్ణయుగం రానుందని రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. జిల్లాకు తాగు, సాగునీరు అందించేందుకు ప్రాముఖ్యత ఇస్తానని అందుకు కృషి చేస్తానన్నారు. తాను రాష్ట్రానికి మంత్రి అయినప్పటికి జిల్లా వాసులకు అందుబాటులో వుండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఆయన రాష్ట్ర ఆర్థికశాఖామంత్రిగా బాధ్యతలు చేపట్టిన పిమ్మట తొలిసారిగా జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు మండల శివారు ప్రాంతంలో అధికారలాంఛనాలతో స్వాగతం పలికారు. స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్, అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ, తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, గుత్తి ఇన్‌చార్జ్, ఆలూరు మార్కెట్‌యార్డుచైర్మన్ గుమ్మనూరు నారాయణ, తదితరులు గజమాలలతో మంత్రికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన బాటసుంకులమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు గావించారు. తదుపరి మన్రో సత్రం వద్ద ఎన్‌టిఆర్ విగ్రహానికి, ప్రధాన కూడళ్లలో గాంధీజీ విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన భారీ రోడ్‌షోలో మంత్రి పాల్గొన్నారు. చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీల మేరకు తమ ప్రభుత్వం తూచా తప్పకుండా అన్ని అమలు చేస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు.

రాష్ట్రాన్ని జగన్ ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. సమర్థుడైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధిని గాడిలో పెడతామన్నారు. అమరావతి రాజధానిని, పోలవరాన్ని పూర్తి చేస్తామన్నారు. యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా ముందుకెళతామన్నారు. పట్టణ ప్రధాన రహదారుల నడుమ రోడ్‌షో కొనసాగింది. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గుంతకల్లు డిఎస్‌పి శివభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిఐ వెంకటరామిరెడ్డి, ఎస్‌ఐ నబీరసూల్ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం, జిల్లా వ్యాప్తంగా టిడిపి, బిజెపి, జనసేన శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## మోసాల ప్రభుత్వం పోయింది..

# మాట నిలబెట్టుకునే నాయకుడొచ్చాడు

- మీడియా సమావేశంలో మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, జూన్ 17 ప్రభాతవార్త బ్యూరో**

ఐదేళ్లపాటు కుట్రలు, కుతంత్రాలతో సాగిన మోసాల ప్రభుత్వం పోయిందని, ఇప్పుడు మాట నిలబెట్టుకునే నాయకుడు వచ్చాడని మాజీ మంత్రి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన నివాసంలో టిడిపి నాయకులతో కలసి మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు చెప్పినట్టుగానే ఐదు కీలక హామీలు నెరవేరుస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఐదు ఫైల్స్‌పై సంతకాలు చేశారన్నారు. పదవీ బాధ్యతలు చేపట్టిన రోజు ఆయన హామీలు నెరవేర్చడం ప్రారంభించారన్నారు. ఇందులో నిరుద్యోగుల ఆశలను నెరవేరుస్తూ ఏకంగా 16,347 ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేసేలా మెగా డిఎస్సీపై సంతకం చేశారు. దీనిపై నిరుద్యోగులు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిన ఘనత కూడా చంద్రబాబుకే దక్కిందన్నారు. ఏటా డిఎస్సీ, జాబ్ క్యాలెండర్ ఇస్తామని హామీనిచ్చిన జగన్‌రెడ్డి ఒక్క పోస్టు, ఒక్క క్యాలెండర్ ఇ వ్వకుండా నిరుద్యోగులు, యువతను మోసం చేశారన్నారు. అలాగే ప్రజలు భూములకు

మిగతా 2లో...

# నామినేటెడ్ పోస్టుల్లో జనసేనకు ప్రాధాన్యత దక్కేనా

-ఆశావాహులు ఎదురుచూపులు..పైరవీలు



పెండ్యాల శ్రీలత



కాయగూరల లక్ష్మీపతి



టిసి వరుణ్



వాసగిరి మణికంఠ



జయరామిరెడ్డి,



ఆకుల ఉమేష్



చిలకం మధుసూదన్‌రెడ్డి



భవాని రవికుమార్

**అనంతపురం ఓల్డ్‌టౌన్, జూన్ 17 ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికలు ముగిశాయి. ఎవరూ ఊహించని రీతిలో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 అసెంబ్లీ, 2 పార్లమెంట్ స్థానాల్లో కూటమి అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిచి క్లీన్ స్వీప్ చేశారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు బాధ్యతలు స్వీకరించిన అనంతరం నామినేటెడ్ పోస్టులు సైతం భర్తీ చేస్తామని ప్రకటన విడుదల చేయడంతో అనంతపురం ఉమ్మడి జిల్లాలోని జనసేన నాయకులు భారీ ఆశలు పెట్టుకున్నారు. వారి ఆశలు ఎంత మేరకు సఫలీకృతం అవుతాయో వేచి చూడాలి. ఇలాంటి తరుణంలో వారి వారి ప్రయత్నాలు చేస్తున్నారు. జనసేన పార్టీ ప్రారంభించినప్పటి నుండి అనంతపురం జిల్లాలో అనంతపురం అర్బన్, ధర్మవరం, గుంతకల్లు, పుట్టపర్తి, కదిరి, హిందూపురం నియోజకవర్గాల్లో బలమైన క్యాడర్ వుంది. 2019 ఎన్నికల్లో జనసేన ఒంటరిగా పోటీ చేసినప్పుడు బాగానే ఓట్లు రాబట్టారు. ప్రస్తుతం టిడిపి, జనసేన, బిజెపి పొత్తు వుండడంతో పై నియోజకవర్గాల్లో జనసేన ఇన్‌చార్జులు టికెట్లు ఆశించినప్పటికి రాష్ట్ర వ్యాప్తంగా బలమైన వైసిపిని ఎదుర్కొనే క్రమంలో ఓట్ల బదిలీ విషయంలో ఏమాత్రం తేడా వచ్చినా కష్టమని భావించిన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ కేవలం

మిగతా 2లో...



పత్తి చంద్రశేఖర్

# అనంతలో మంత్రి పయ్యావులకు జన నీరాజనం



- ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో భారీ స్వాగతం
- పయ్యావుల ఆర్థిక శాఖకే వన్నె తెస్తారు.. ఆ తెలివి తేటలు ఆయనకే సొంతం
- రాష్ట్రానికే మంత్రిని.. జిల్లాకు కూలీగా పని చేస్తా.. మంత్రి పయ్యావుల కేశవ్

భారీ గజమాలతో మంత్రికి స్వాగతం పలకుతున్న అనంత ప్రజలు, టిడిపి నాయకులు

← వివరాలు 2లో...

# భక్తిశ్రద్ధలతో బక్రీదు పండుగ

- ముస్లిములతో కిక్కిరిసిన ఈద్గా మసీదులు - శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకులు





నమాజు కోసం బారులుదీరిన ముస్లిములు, పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం, జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధి**

అనంతపురం జిల్లా వ్యాప్తంగా ముస్లిములు బక్రీదు పండుగను ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పలు ఈద్గాలు, మసీదులు ముస్లిములతో కిక్కిరిశాయి. ఉదయం 7 గంటల నుంచే పండుగ నమాజు చదివిస్తుండడంతో ఆయా మసీదులు, ఈద్గా మైదానాలు జనాలతో నిండిపోయాయి. పెద్దలు, పిల్లలు నూతన వస్త్రాలు ధరించి పండుగ నమాజును ఆచరించేందుకు ఈద్గాలకు వెళ్లారు. నమాజు అనంతరం ఖుర్బానీ ఇచ్చి మాంసంను బంధువులు, పేదలకు పంపిణీ చేశారు. ఆయా ఈద్గా మైదానాల వద్ద ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకులు తరలి వెళ్లారు. నమాజు చదివిన అనంతరం ముస్లిములకు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలను తెలిపారు. టిడిపి నాయకులతో పాటు వైసిపి నాయకులు కూడా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఖుర్బానీ సందర్భంగా ఆయా ప్రాంతాలలో పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. అనంతపురం నగరంలో డైవర్స్‌కాలనీ వద్ద ఉన్న ఈద్గా మైదానంలో పెద్దసంఖ్యలో ముస్లిములు బక్రీదు పండుగ నమాజును చదివేందుకు వచ్చారు. ప్రజల సౌకర్యార్థం నగరంలోని పలు మసీదులలో కూడా పండుగ నమాజు ఏర్పాటును చేశారు. ఈద్గామైదానంలో నమాజు అనంతరం ముస్లిములకు అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మినారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌లు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆలింగనం చేసుకుని ఈద్‌ముబారక్ చెప్పారు.

## ప్రతిసాగు భూమిలో

# నీటి సంరక్షణ నిర్మాణం తప్పనిసరి

- వ్యవసాయంలో సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



హాజరైన మహిళా రైతులు

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 17 ప్రభాతవార్త**

వ్యవసాయానికి వాననీటిపై మాత్రమే ఆధారపడకుండా సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ రైతులకు సూచించారు. సోమవారం నగరంలోని పంగల్‌రోడ్డులో వున్న ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ నిర్వహించిన ప్రపంచ కరువు, ఎడారీకరణ నివారణ దినోత్సవంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవలి సంవత్సరాల్లో ఆనవాయితీగా వస్తున్న మీ భూములను బీడుగా ఉంచవద్దని ఎడారీకరణ సంకేతాలను తిప్పికొట్టేందుకు కనీసం పశుగ్రాసం కోసం ఏదైనా పండించండి అని రైతులకు సూచించారు. జిల్లాలో గత కొన్ని దశాబ్దాలుగా వర్షాలు తక్కువగా లేదా విపరీతంగా కురుస్తున్నాయన్నారు. వ్యవసాయ చెరువు, మరేదైనా నీటి సంరక్షణ నిర్మాణం ఆవశ్యకతపై రైతు సమాజంలో అవగా హన కల్పించేందుకు ప్రతి సంవత్సరం ఏఎఫ్ ఎలాలజీ సెంటర్‌ను ఆచరిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. జిల్లా అటవీశాఖ అధికారి వినీత్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి రైతుకు తమపొలాల్లో సరిహద్దు మొక్కలుగా నాటేందుకు 100 మొక్కలు ఉచితంగా అందచేస్తామని టేకు, మహోగని, గంధపుచెట్లు, ఎర్రచందనం, చింతపండు మొక్కలను అటవీశాఖ నర్సరీల్లో అందుబాటులో వున్నాయని రైతులు తమకు నచ్చిన వాటిని తీసుకోవచ్చున్నారు. ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ అనంతపురం జిల్లాలోని 8 మండలాల్లో గత 40సంవత్సరాలుగా నీటి సంరక్షణ ప్రాజెక్ట్‌లపై పనిచేస్తోందని కొన్ని వాతావరణ-తట్టుకోగల పంటలను ప్రదర్శన ప్లాట్లను ఉపయోగించి విత్తే నమూనాలను అభివృద్ధి చేసి సాంకేతికతను 25 వేల ఎకరాలకు విస్తరించింది,

మిగతా 2లో...

## రాష్ట్రానికి మంత్రైనా

# నియోజకవర్గ అభివృద్ధికి మొదటి కూలీనవుతా..!

- గుండెల్లో పెట్టుకున్న నియోజకవర్గం కోసం ఒక గంట ఎక్కువగానే పనిచేస్తా
- మంత్రి అన్న పిలుపు కన్నా కేశవన్న అన్న పిలుపుతోనే గుండె నిండుతుంది
- నిద్ర మానుకొనైనా నియోజకవర్గ ప్రజలకు చెప్పిన ప్రతి మాటను నిలబెట్టుకుంటా
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భయంకరంగా ఉంది ఐదేళ్ళలో ఏం జరిగిందో తెలుసుకుంటా
- 30సం॥ రాజకీయంలో ఎవరినీ ద్వేషించలేదు దూరమైన వారిని అక్కున చేర్చుకుంటా
- ఉరవకొండ బహిరంగ సభలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, జూన్ 17 ప్రభాతవార్త**

రాష్ట్రానికి మంత్రినైనా ఉరవకొండ నియోజకవర్గ అభివృద్ధికి మొదటి కూలీనవుతానని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా ఆయన సోమవారం ఉరవకొండకు రాగా ఎన్డీఏ కూటమి శ్రేణులు ఆయనకు అడుగడుగునా అఖండ స్వాగతం పలికారు. రాత్రి 8.30 గంటల ప్రాంతంలో కవితా సర్కిల్‌లో నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు చూపిన ఆధరాభిమానులు చూస్తుంటే నాపై ఎంత బరువు బాధ్యతలు ఉన్నాయో అర్థమవు తోంద న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై నమ్మకంతో గెలిపించడం ఒకెత్తైతే ఉరవకొండ చరిత్రను తిరగరాసిన ప్రతి ఒక్కరికి శిరస్సువంచి నమస్కరిస్తున్నానన్నారు. తాను కష్టాలు, కన్నీళ్ళు, అవమానాలు చాలా చూశానని ఇప్పుడు అభిమానం చూస్తున్నానన్నారు. గుండెల్లో పెట్టుకున్న నియోజకవర్గ ప్రజల కోసం ఒక గంట ఎక్కువైనా పనిచేస్తానుగాని నిమిషాన్ని

మిగతా 2లో...



ఉరవకొండలోని ప్రధాన కూడలిలో నిర్వహించిన సభలో బహిరంగ సభలో ప్రసంగిస్తున్న రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

## శ్రీపేటా ఆలయ పాలకమండలి రాజీనామా

- తక్కువ టైంలోనే అత్యుత్తమ సేవ




**హిందూపురం, జూన్ 17 ప్రభాతవార్త**

హిందూపురం ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన శ్రీపేటా వేంకటరమణస్వామి ఆలయం పాలక మండలి ప్రతినిధులు సోమవారం రాజీనామా చేశారు. ఈ మేరకు ఆలయ ట్రస్ట్ కమిటీ చైర్మన్ నవీన్‌చంద్ర భగీరథ నేతృత్వంలోని పాలకవర్గం సభ్యులు ఈ మేరకు నిర్ణయం తీసుకుని రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయశాఖ అధికారులకు రాజీనామా లేఖను పంపారు. ఏపిలో ప్రభుత్వం మారిన క్రమంలో ఈ మేరకు వారు నిర్ణయం తీసుకుని కొత్త పాలకమండలి ఏర్పాటుకు మార్గం కల్పించారు. కాగా ఆలయ చైర్మన్‌గా పనిచేసిన నవీన్, పాలకమండలి సభ్యులు తాము పని చేసిన సుమారు 5 నెలల స్వల్ప వ్యవధిలోనే శ్రీవారికి ఉత్తమ సేవలందించి భక్తుల నుండి ప్రశం సలు అందుకున్నారు. భక్తాదుల సహకారంతో ఆలయం గర్భగుడి ద్వారానికి సుమారు 25 లక్షల రూపాయల వ్యయంతో వెండి తోరణం శ్రీవారి చిత్రాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా మూలవిరాట్ శ్రీవేంకటేశ్వరునికి భక్తుల సౌజ న్యంతో బంగారు కళ్లను ఆలంకరణ చేశారు. వైకుంఠ ఏకాదశి నుండి తిరుప్పావై సేవ, ప్రతి శనివారం ప్రాకారోత్సవం, ఇతర ప్రత్యేక పూజా కైంకర్యాలను నిర్వహిస్తూ విజయవంతంగా తమ బాధ్యతలను నెరవేర్చారని భక్తులు అభినందిస్తున్నారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం

**అమరాపురం, జూన్ 17 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురంలో బక్రీద్ వేడుకలను సోమవారం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మసీదులు, ఈద్గాల వరకు ముస్లింసోదరులు ప్రత్యేక ర్యాలీగా తరలివెళ్లారు. అనంతరం మతపెద్దలు ముతవల్లిల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బక్రీద్ పండుగ విశిష్టతను మతపెద్దలు వివరించారు. త్యాగనిరతికి, ధర్మ నిబద్ధతకు ప్రతీక బక్రీద్ పండుగని అత్యంత భక్తిశ్రద్ధలతో ఆనందోత్సా హాలతో బక్రీద్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు హిందువులు ఈద్ ముబారక్ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు.

## టిడిపి నాయకులు, కార్యకర్తల సంబరాలు



విజయోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**అమరాపురం, జూన్ 17 ప్రభాతవార్త**

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టడంతో మండలంలోని విరుపాసముద్రం, పేలుబండ, నడలుడం గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని దేవాలయంలో విశేష పూజలు నిర్వహించి పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు విరుపాసముద్రంలో మండల కన్వీనర్ గణేష్, రాష్ట్ర వాల్మీకి సాధికారిక సభ్యులు మంజునాథ్, పేలుబండ గ్రామంలో మాజీ సర్పంచు ఈరన్న, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ శివరుద్రప్ప, మండల ప్రధాన కార్యదర్శి జయరామప్ప, మాజీ సర్పంచు విశ్వేశ్వర, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, ఎస్‌సి సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, టిడిపి సీనియర్ నాయకులు గురుసిద్ధప్ప, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు



ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

**పుట్టపర్తి టౌన్ జూన్ 17 ప్రభాతవార్త**

మమతా సమతల సమ్మిళితాన్ని చాటిచెప్పే బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం మైనారిటీ సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. సోమవారం పట్టణంలో ముస్లిం మసీదులలో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. మత పెద్దలు బక్రీద్ అంటే త్యాగానికి ప్రతీక అని సన్మార్గంలో నడిపించు పవిత్ర ఖురాన్ అందించి సూత్రాలను ఒకరు ముబారక్ తెలుపుకోన్నారు. పవిత్ర పర్వదినంగా భావించే బక్రీద్ పర్వదినం సందర్భంగా తమ శక్తి కొలది పేదలకు దానధర్మాలు చేశారు. మండల వ్యాప్తంగా ముస్లింలు ఈ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యురాలు పల్లె సింధూరరెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, మాజి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పత్తి చంద్రశేఖర్ తదితరులు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలు ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

**గుడిబండ, జూన్ 17 ప్రభాతవార్త**

గుడిబండ మండలంలో ముస్లిం సోదరులు త్యాగానికి ప్రతీక అయిన బక్రీదు పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాళ్లపల్లి, శంకరగల్లు, కెఎన్ పల్లి, గుడిబండ, హుస్సేన్‌పురం, కొంకల్లు, మందలపల్లి తదితర గ్రామాలలో బక్రీదు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో మండలంలోని ముస్లిం సోదరులు ర్యాలీగా బయల్దేరి మసీదుకు చేరుకొని ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ చాంద్ బాషా, తేదేపా మైనార్టీ మండల అధ్యక్షులు షబ్బీర్, గౌస్‌పీరా, నజీర్, ముబారక్, షాబూ, కొంకల్లు మత్తుసాబ్, ఫకృద్దీన్ తదితర మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## మిస్సింగ్ కేసు నమోదు

**లేపాక్షి, జూన్ 17 ప్రభాతవార్త**

లేపాక్షి పోలీసుస్టేషన్‌లో సోమవారం మిస్సింగ్ కేసు నమోదు అయినట్లు ఎస్ఐ గోపి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు మండలంలోని కంచిసముద్రం గ్రామానికి చెందిన కురుబ సుధ అనే వివాహిత ఇళ్లు వదిలి వెళ్లిపోయినట్లు భర్త శ్రీనివాసులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సుధ తన ఇద్దరు కుమారులతో కలిసి ఆదివారం 8 గంటల సమయంలో ఇంటి నుండి వెళ్లిపోయిందన్నారు. చుట్టుపక్కల బంధువుల ఇళ్లను వెలికినా ప్రయోజనం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రశాంతంగా ఉన్న మండలంలో చిచ్చురేపుతున్న శంకరనారాయణ



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

**గోరంట్ల జూన్ 17 ప్రభాతవార్త**

ప్రశాంతవగా ఉన్న గోరంట్ల మండలంలో మాజి మంత్రి శంకర్‌నారాయణ వచ్చి గ్రూపులు చేస్తు చిచ్చు రేపుతున్నారని సోమవారం గోరంట్ల పట్టణంలోని టిడిపి కార్యలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో మండల కన్వీనర్ సోమశేఖర్ తో పాటు తదితరులు తెలిపారు. ఆదివారం వానవోలు ఉప సర్పంచ్ బులెట్ బాబు ఇంటిపై రాళ్ళు వేశారని పరామర్శించడానికి వచ్చిన తర్వాత అనవసరంగా టిడిపి జనసేన నాయకులు వేశారని కబర్ధార్ అంటూ అరోపనలు చేయడం హెచ్చరించడం సిగ్గుచేటని వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడడం మానుకోవాలి అన్నారు. బాబు చేస్తున్న దందాలు దౌర్జన్యాలు అరాచకాలు అన్నీ ఇన్నీ కావని మండలంలో ఎవరిని అడిగినా చెబుతారని తెలిపారు. ఇలాగే టిడిపి జనసేన నాయకులపై ఆరోపనలు చేస్తే శంకర్ నారాయణపై కేసు పెట్టడంతో పాటు ధర్నా కార్యక్రమాలు చేపడతారని తెలిపారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ముస్తి మైనారిటి యువకుడిపై సోషల్‌మిడియాలో పోస్టుపెట్టారని ఇంటిమీద దాడి చేసి అతనిని గాయపరిచారని అలాగే కేసు పెట్టారని ఆరోపించారు. ప్రశాంతగా ఉన్న మండలాన్ని మళ్లి ఇన్చార్జ్ కావాలనే ఉద్ధేశ్యంతో చిచ్చు రేపుతున్నారని ఇలాంటివి మానుకోవలన్నారు. పెట్రోల్‌బంక్ హంపయ్య మాట్లాడుతూ మాజి మంత్రి మాఇంటిలోనే చిచ్చులు పెట్టాడని అనవసరంగా తనను దాదాపు ఆరు కొట్టు టర్నోవర్‌చేస్తున్న ప్రెట్రోల్ బంక్‌లు సీజ్ చేయించి ఆర్ధికంగా దెబ్బ తీయడం జరిగిందన్నారు. తనను సోందేపల్లికి వచ్చి బుల్లెట్ బాబు కూడా బెదిరించడం జరిగిందని ఆరోపించారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ సోమశేఖర్, పార్లమెంట్ కార్యదర్శి దేవా నరసింహప్ప, పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథ్‌రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి ఆశ్వర్ధరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు బాలకృష్ణ చౌదరి, మాజి సర్పంచ్ సుధాకర్ రెడ్డి, నిమ్మల శ్రీధర్, తిరుమాల జయరాం, విరే వేణుగోపాల్, పుశుపులేటి శ్రీనివాసులు, హంపయ్య, వార్డు మెంబర్ నాగరాజు, రాజారెడ్డి, జనసేన సురేష్, జయరాం, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి శంకర్‌నారాయణా అవినీతి అక్రమాలు వెలికితీస్తాం: మాజి ఎంపి నిమ్మల కిష్టప్ప



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజి ఎంపి నిమ్మల కిష్టప్ప

**గోరంట్ల జూన్ 17 ప్రభాతవార్త**

ఉమ్మడి ఎన్డీఏ ప్రభ్వు హయంలో మాజి మంత్రి శంకర్‌నారాయణ గత ప్రభుత్వ హయాంలో చేసిన అవినీతి అక్రమాలు భూకబ్జాలపై విచారణ జరిపించి వెలికి తీస్తామని టిడిపి పొష్ట ఉపాధ్యక్షులు మాజి ఎంపి నిమ్మల కిష్టప్ప తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బుల్లెట్ బాబు ఇంటిపై రాళ్ళు వేశారని పరామర్శిచడానికి ఖబర్ధార్ అనడం ఎంత వరకు సమంజసం అని ఇప్పుడు ఎవరు ఖబర్ధార్ అనాలో గుర్తు చేసుకొవలన్నారు. బుల్లెట్ బాబు కూడా ఎన్నో దాందాలు అక్రమాలు, కబ్జాలు చేశారని రాళ్ళు వేయడం టిడిపి జనసేన పార్టీలకు ఏమి అవసరం అని అతని వ్యవహారాలవల్లె జరిగి ఉంటాయని ప్రశాం తరంగా ఉన్న గోరంట్లలో మళ్ళి చిచ్చు రేపడానికి వచ్చావా శంకర్‌నారాయణా అంటూ ప్రశ్నించారు. నిర్ధాక్షన్యంగా నడిరోడ్డుపూ కబ్జా పై ప్రశ్నించిన నాయకుడు సురేష్ పై దాడిచేస్తుంటే నేనే పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు, జర్నలిస్టులపై దాడులు చేశారని ప్రశ్నించిన వారిపై దాడులు చేసి నేడు మళ్లి ఖబర్ధార్ అనడం సిగ్గుచేటు అన్నారు. ఆయనతో పాటు మాజి సర్పంచ్ నిమ్మల చంద్రశేఖర్ పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూముల పట్టాల వ్యవహారం నిగ్గు తేల్చండి

- ధర్మవరం బిజెపి నాయకులు డిమాండ్



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**ధర్మవరం, జూన్ 17 ప్రభాతవార్త**

ధర్మవరం నియోజకవర్గం వ్యాప్తంగా గత ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూముల వ్యవహారం కుంభకోణం ఒక చరిత్రలో నిలిచిపోయే విధంగా గత ప్రభుత్వం అధి కారులు చేయడం జరిగిందని ధర్మవరం అసెంబ్లీ బిజెపి కన్వీనర్ జి.గోపాల్‌రెడ్డి అన్నారు. బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ, ధర్మవరం మండలాల్లో భూమిలేని నిరుపేదలను గుర్తించడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని, అందులో భాగంగా వారికి కావలసిన వైసీపీ నేతలకే భూములను కట్టబెట్టారని, అంతేకాకుండా ఈ భూములు కట్టబెట్టే వ్యవహారంలో కొన్ని లక్షల రూపాయలు అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. దాదాపు నియోజకవర్గ వ్యాప్తంగా వెయ్యి ఎకరాలపైన అక్రమాలు జరిగాయన్నారు. ఈ వ్యవహారం అంతా అధికారుల కను సన్నల్లోనే జరిగింది. కాబట్టి గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ఇచ్చిన పట్టాలను రద్దు చేయాల్సిందిగా కోరుకుంటున్నామన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అధికారులు నియోజకవర్గ వ్యాప్తంగా భూమిలేని నిరుపేదలను గుర్తించి సాగుకు పనికొచ్చే భూములను వారికి కేటాయించవలసిందిగా ధర్మవరం నియోజకవర్గం బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. అదే విధంగా తప్పు చేసిన అధికారులను గుర్తించి వారిపైన చర్యలుతీసుకుని తగిన శిక్ష విధజంచాల్సిందిగా ఉన్నతిధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు జింక చంద్రశేఖర్, ఓబులేసు, జిల్లా సీనియర్ నాయకులు కావేటి మల్లికార్జున, గొట్లూరు రామకృష్ణ, కృష్ణ ప్రసాద్, పోతులయ్య, బిల్లా కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## మురుగు నీటి సమస్య పరిష్కరించండి




**పుట్టపర్తి టౌన్ జూన్ 17 ప్రభాతవార్త**

ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం అయిన పుట్టపర్తి పురవీధులలో మురుగు నీరు పొంగిపోర్లుతోంది. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యలయం వెనుక ఉన్నఒక కాలనిలో మురుగు నీరు రోడ్లపై పొంగి పొర్లి దుర్వాసన వెదజల్లుతోంది దీంతో ఆ కాలనీవాసులు మాట్లాడుతూ వర్షాకాలం వస్తే డ్రైనేజి పొంగిపోర్లి ఒక్కోక్కసారి ఇళ్లలోకి కూడా చేరి దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. సంబంధిత అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్లిన సమస్య పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం నీరు చిత్రావతి నదిలోకి వెళ్లకుండా కొందరు అక్రమార్కులు అక్రమంగా కట్టడాలు కట్టడం వల్ల ఈ సమస్య వస్తుందన్నిరు. గతంలో రెండు మూడు సార్లు ఇలానే జరిగిందని సమస్య పునరావృతం కాకుండా సంబందిత అధికారులు ఇప్పటికైన స్పందించి తగు చర్యలు తీసుకొవాలని శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నామన్నారు.

# అనంతలో మంత్రి పయ్యావులకు జన నీరాజనం



భారీగా హాజరైన టిడిపి నాయకులు, కార్యకర్తలు

**అనంతపురం అర్బన్, జూన్ 17 ప్రభాతవార్త**

ఆర్థిక శాఖకే వన్నె తెచ్చే మంత్రి పయ్యావుల కేశవ్ పని చేస్తారని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి జిల్లాకు వచ్చిన సందర్భంగా ఘన స్వాగతం లభించింది. ముఖ్యంగా అనంతపురం నగర శివారులోని తపోవనం సర్కిల్‌లో ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో కనివిని ఎరుగని రీతిలో మంత్రి పయ్యావులకు స్వాగతం పలికారు. వేలాది మంది పార్టీ శ్రేణులు, నాయకులు తరలివచ్చి గజమాలతో సత్కారం చేశారు. పూల వర్షం కురిపిస్తూ.. మంగళహారతులు పట్టారు. జై పయ్యావుల అనే నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో కష్టాలు చూశానన్నారు. ముఖ్యంగా జిల్లాలో కరవులు, కన్నీళ్లు, కష్టాలు, రైతాంగం ఆత్మహత్యలు చూస్తూ పెరిగానన్నారు. వీరి కష్టాల్ని కొంత వరకైనా తీరుస్తానన్నారు. మా పార్టీపైన మరీ ముఖ్యంగా చంద్రబాబుపై నమ్మకంతో 14 అసెంబ్లీ, 2 ఎంపి స్థానాల్లో భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానన్నారు. నేను రాష్ట్రానికి మంత్రినేమో కానీ, ఈ జిల్లాకు మాత్రం కూలీనేనని అన్నారు. ఒక కూలీ లాగా ఒక్క నిమిషం తక్కువ కాకుండా గంట ఎక్కువగా పని చేసి జిల్లాకు మేలు చేస్తానన్నారు.

**మంత్రి పయ్యావులకు మాత్రమే ఆ తెలివి తేటలు సొంతం : ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలవగానే.. పయ్యావుల కేశవ్ మంత్రి అవుతారని, అందరూ ఆర్థిక శాఖ ఆయనకు కచ్చితంగా ఇస్తారని ఊహించానని, అనుకున్నదే నిజమైందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ఇది కేవలం ఉరవకొండ ప్రజల ఆకాంక్ష మాత్రమే కాదని, అనంతపురం జిల్లాతోపాటు రాష్ట్రంలో ప్రతి ఒక్కరు కోరుకున్నారన్నారు. పయ్యావుల కేశవ్ ఆ తెలివితేటలు, వాక్ ఛాతుర్యం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదన్నారు. ఆయన అసెంబ్లీ మైక్ పట్టుకుంటే వైసీపీ నాయకుల్లో వణుకు పుట్టేదని, ఇక ప్రెస్ మీట్ పెడితే వైసీపీ భాగోతాలు ఎక్కడ బయటపడుతాయోనన్న ఆందోళన వారిలో కనిపించేదన్నారు. రాష్ట్రంలో ఆర్థిక శాఖను డీల్ చేయగలిగే శక్తి సామర్థ్యాలు కేశవ్ అన్నకు మాత్రమే ఉన్నాయని, గత ఐదేళ్లలో ఆర్థిక వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందని, దీనిని మళ్లీ గాడిలో పెట్టే శక్తి పయ్యావుల కేశవ్‌కి ఉందన్నారు. ఆయన రాష్ట్రానికి ఎంతో చేయాల్సి ఉందని, కానీ మన జిల్లాకు మరీ ముఖ్యంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గాన్ని ప్రత్యేకంగా చూడాలని కోరారు. బడ్జెట్ లెక్కలు వేసేటప్పుడు మాకు కొంచెం ఎక్కువ వేస్తారని ఆశిస్తున్నామని దగ్గుపాటి అన్నారు.

# ....నియోజకవర్గ అభివృద్ధికి మొదటి కూలీనవుతా..!





సభకు పెద్దఎత్తున తరలివచ్చిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ కార్యకర్తలు

**మొదటిపేజీ తరువాయి....** కూడా వృధా చేయనన్నారు. రైతులు, మహిళలు, యువకులు అన్ని వర్గాల అభివృద్ధికి మొదటి కూలీనవుతానన్నారు. తనకు మంత్రి అనే పిలుపు కన్నా కేశవన్న..కేశవ్ అనే పిలిస్తేనే గుండె నిండుగా ఉంటుందన్నారు. సాగునీటి సమస్య కోసం రేపటి నుంచే పనిచేస్తానని చెప్పిన పయ్యావుల కేశవ్ నిద్ర మానుకొనైనా చెప్పిన ప్రతి మాటను నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. 28 సంవత్సరాల వయసులో టీడీపీ జండా పట్టుకొని వస్తే ఆశీర్వదించారని నేను చేసిన తప్పులతోనే నన్ను ఓడించారుగాని మరొకటి కాదన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి భయంకరంగా ఉందని పుస్తకాలు తిరగేస్తే పరిస్థితి అవగాహనకు వస్తుందన్నారు. గడిచిన ఐదేళ్ళలో ఏం జరిగిందో తెలుసుకొని గాడిలో పెట్టే బాధ్యతను చంద్రబాబు తనపై పెట్టారని దాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు. నేను అమరావతిలో ఉన్నా ఢిల్లీలో ఉన్నా నా గుండె చప్పుడు ఎప్పుడూ ఉరవకొండ..ఉరవకొండ అనే వినిపిస్తుందన్నారు. మంత్రి అనే కొత్త ఉద్యోగం గూర్చి తెలుసుకోవాల్సి ఉందని మంత్రి అయ్యారు నియోజకవర్గానికి అందుబాటులో ఉండరని మాత్రం ఎవరూ అనుకోవద్దన్నారు. 30 ఏళ్ళ రాజకీయ జీవితంలో ఎవరినీ ద్వేషించలేదని ఎవరైనా దూరం అయినా వారిని అక్కున చేర్చుకుంటాన న్నారు. పొత్తు ధర్మాన్ని దృష్టిలో పెట్టుకొని పనిచేస్తానని స్పష్టం చేశారు.

**కరువు సీమ సస్యశామలానికి నిధులు తెచ్చే బాధ్యత ఉంది:**

రాష్ట్ర ఆర్థిక మంత్రిగా పయ్యావుల కేశవ్‌కు కరువు సీమను సస్యశామలం చేసేందుకు అవసరమైన నిధులు తీసుకొచ్చే బాధ్యతుంటుందని అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. ఉరవకొండ సభలో ఆయన మాట్లాడుతూ ఎంపీగా ఉరవకొండ ప్రాంత అభివృద్ధి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఎన్నికల ప్రచారంలో అన్ని గ్రామాల్లో తిరిగానని అయితే ఉరవకొండకు రాలేకపోయానని అయినా తనను గెలిపించిన ఉరవకొండ ప్రజలను మర్చిపోనన్నారు. పయ్యావుల కేశవ్ 30 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఒక నియోజకవర్గం నుండి 7 సార్లు పోటీ చేయడం అనేది సామాన్యమైన విషయం కాదని అది పయ్యావులకే దక్కిందన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంటకశివుడు యాదవ్ మాట్లాడుతూ ఉరవకొండ పయ్యావుల కేశవ్ ఎల్లపుడూ అండగా ఉంటుందని ఈ అశేష జనవాహిణిను చూస్తే తెలుస్తుందనా న్నరు.

**అడుగడుగునా జన నీరాజనం..**

రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత పయ్యావుల కేశవ్ తొలిసారి నియోజకవర్గానికి రావడంతో ఆయనకు ప్రజలు నిరాజనాలు పలికారు. ఆయన నియోజకవర్గంలోని కూడేరు మండలంలోకి ప్రవేశించినప్పటి నుండి వందలు, వేలాది మంత్రి పార్టీ కార్యకర్తలు అభిమానులు దారి పొడవునా పూలజల్లు కురిపిస్తూ, గజ మాలలతో సత్కరిస్తూ కనివిని ఎరుగని రీతిలో అపూర్వ స్వాగతం పలికారు. షెడ్యూల్ ప్రకారం మంత్రి పయ్యావుల కేశవ్ మధ్యాన్నం 3 గంటలకే ఉరవకొండకు రావాల్సి ఉండగా రాత్రి 8.30 గంటల సమయంలో ఆయన చేరుకున్నా ఆయన రాకకోసం ఎదురుచూస్తున్న వారిలో మాత్రం అభిమానం చెక్కుచెదరలేదు. ఆయన బహిరంగ సభ ముగించుకొని తన స్వగ్రామం పెద్ద కౌకుంట్లకు వెళ్లే వరకు ఆయన వెంటే నడిచారు.

**భారీగా బాణా సంచా పేల్చి సంబరాలు:**

పయ్యావుల కేశవ్ రాష్ట్ర ఆర్థిక మంత్రి హోదాలో తొలిసారి నియోజకవర్గానికి విచ్చేస్తుండటంతో ఉదయం మొదలు రాత్రి వరకు నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణం బాణాసంచా పేలుళ్ళతో మారు మ్రోగింది. గంటల తరబడి బాణా సంచా పేల్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## ...నీటి సంరక్షణ నిర్మాణం తప్పనిసరి

**మొదటిపేజీ తరువాయి...** 30 వేల మంది రైతులకు ఉపయోగపడింది. అనంతపురంలో 2023లో ఎన్నడూలేని విధంగా జలకళా కరువు ఏర్పడిందని, ఈ ఏడాది జూన్‌లో 140 మిల్లీమీటర్ల వర్షం కురిసిందని, 515 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని, ఎఫ్ ఎకాలజీ సెంటర్ రైతులకు 5 వేల మందికి సహాయం చేశామని డైరెక్టర్ వైవి మల్లారెడ్డి తెలిపారు. వ్యవసాయ చెరువులు, ఇతర నీటి సంరక్షణ నిర్మాణాల ద్వారా రక్షిత నీటిపారుదలను అందించడంలో ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా అనంతపురం ఆర్డీటి ఇన్‌క్లూజివ్ స్కూల్ గ్రౌండ్‌లో సంరక్షణ పద్ధతులు, పంటల పద్ధతులు, సహజ వ్యవసాయ పద్ధతులు, విభిన్న యాంత్రిక సమర్థవంతమైన వ్యవసాయ పనిముట్లతో కూడాన భారీ ప్రదర్శన నిర్వహించారు. రైతులు భూమిలో ఒక ఫారంఫండ్ లేదా మరేదైనా నిర్మాణంతో నీటిని సంరక్షించాలని జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి రత్నకుమార్, ఏపిఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.రఘు నాథరెడ్డి, నీటి సంరక్షణ నిర్మాణాల్లో పనిచేస్తున్న పలు ప్రభుత్వేతర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆర్డీటి క్షేత్రస్థాయి సిబ్బంది నిర్వహించిన కళాజాతా రైతులను ఆకట్టుకుంది.



వ్యవసాయ పరికరాలను పరిశీలిస్తున్న కలెక్టర్

## నామినేటెడ్ పోస్టులలో జనసేనకు ప్రాధాన్యత దక్కేనా

**మొదటిపేజీ తరువాయి...**21 అసెంబ్లీ, 2 పార్లమెంట్ స్థానాలను తీసుకున్నారు. ఇందులో భాగంగా రాయలసీమలో కేవలం తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో మాత్రమే జనసేన పోటీ పడి గెలుపొందింది. మిగిలిన అన్ని నియోజకవర్గాల్లో జనసేనాని పిలుపు మేరకు జనసేన క్యాడర్ మొత్తం ఆయా నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులైన టిడిపి, బిజెపి అభ్యర్థుల విజయం కసం శక్తివంచన లేకుండా పనిచేసింది. కూటమి అభ్యర్థులకు ఓట్లు బదిలీ కావు, బిజెపి పొత్తు వుండి కాబట్టి మైనార్టీ ఓట్లు పడవని వైసిపి చేసిన ప్రచారాన్ని కూటమి నేతలు పటాపంచలు చేస్తూ అత్యధిక స్థానాల్లో గెలుపొంది తిరుగులేని విజయాన్ని కైవసం చేసుకుంది. ఇటీవల జరిగిన మంత్రి వర్గవిస్తరణలో భాగంగా పవన్‌కళ్యాణ్‌కు ఉపముఖ్యమంత్రి పదవితో పాటు మరి కొందరికి అవకాశం కల్పించారు. అంతా బాగానే వుంది. పార్టీ అధికారంలో వచ్చింది. మా పరిస్థితి ఏమిటని జనసేన పార్టీ నాయకులు నామినేటెడ్ పోస్టుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. దాదాపు దశాబ్దకాలంలో పార్టీ జెండా మోసి, లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టుకుని అధికార పార్టీని ఎదిరించి కేసులు పెట్టించుకుని అన్ని రకాల నష్టపోయిన జనసైనికులు ఈ సారైనా తమకు అవకాశం వస్తుంది రాకపోదని భావిస్తున్నారు. ముఖ్యంగా అనంతపురం జిల్లాలో అనంతపురం నియోజకవర్గం నుండి టిసి వరుణ్, భవాని రవిశంకర్, పెండ్యాల శ్రీలత, కాయగూరల లక్ష్మీపతి, ధర్మవరం నుండి చిలకం మధుసూదన్‌రెడ్డి, పుట్టపర్తి నుండి పత్తి చంద్రశేఖర్, గుంతకల్లు నుండి వాసగిరి మణికంత, హిందూపురం నుండి ఆకుల ఉమేష్ ఎమ్మెల్యే టికెట్ ఆశించారు. అధినాయకత్వం సూచన మేరకు కూటమి అభ్యర్థుల విజయం కోసం శక్తివంచన లేకుండా వారు పనిచేశారు. వీరితో పాటు కుంటిమద్ది జయరామిరెడ్డి, భైరవప్రసాద్, ఈశ్వర్, లాయర్ మురళీ, పేరూరు శ్రీనివాసులు, తదితరులు పార్టీ కార్యకలాపాల్లో, ఎన్నికల క్రియాశీలకంగా వ్యవహరించారు. ప్రభుత్వం త్వరలో భర్తీ చేయబోయే ఎంఎల్‌సి, కార్పోరేషన్ చైర్మన్, డైరెక్టర్లు, మార్కెట్‌యార్డుచైర్మన్, అహుడా చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ, ఏడిసిసి, డిసిఎంఎస్, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యులు, తదితర నామినేటెడ్ పోస్టుల కోసం పార్టీ నాయకులు ఇప్పటికే పావులు కదుపుతున్నారు. అలాగే రెండేళ్లలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా సిద్ధమవుతున్నారు.

## ...మాట నిలబెట్టుకునే నాయకుడొచ్చాడు

**మొదటిపేజీ తరువాయి...**రక్షణ లేకుండా జగన్‌రెడ్డి తీసుకొచ్చిన నల్ల భూ హక్కు చట్టాన్ని రద్దు చేస్తూ చంద్రబాబు రెండవ సంతకాన్ని చేశారన్నారు. అప్రజాస్వామికంగా తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పిన విధంగానే హామీ నెరవేర్చారన్నారు. ఇక అవ్వాతాతలకు ఇచ్చిన హామీ మేరకు పింఛన్ మొత్తాన్ని రూ.3వేల నుంచి ఒకేసారి రూ.4వేలకు పెంచారన్నారు. 2019లో కూడా చంద్రబాబు పింఛను రూ.2వేలు చేశారన్నారు. ఇప్పుడు 66లక్షల మందికి నాలుగు వేల చొప్పున అలాగే ఏప్రిల్ నుంచే పెరిగిన పింఛన్ అమలు చేస్తామన్న విధంగా రూ.7వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా ఎంతో మంది విద్యార్థులు డిగ్రీలు పూర్తి చేస్తున్నా, ఉద్యోగాలు రావడం లేదన్నారు. వారిలో నైపుణ్య మెలకువలు పెంచే విధంగా నాల్గవ సంతకం నైపుణ్య గుణన మీద చేశారన్నారు. వీరిలో ఎలాంటి నైపుణ్యాలు ఉన్నాయి..? పరిశ్రమల అవసరాలకు అనుగుణంగాఎలాంటి నైపుణ్యాలు అవసరమా నైపుణ్య గణన ద్వారా గుర్తిస్తామన్నారు. గతంలో పేదలకు 5రూపాయలకు నాణ్యమన భోజనం అందించేందుకు అన్నా క్యాంటీనన్లు తీసుకొస్తే జగన్‌రెడ్డి కక్ష పూరితంగా మూసివేయించారన్నారు. కానీ పేదల ఆకలిని గుర్తించిన చంద్రబాబు అన్నా క్యాంటీన్లను తెరిచే విధంగా 5వ సంతకం చేశారన్నారు. ఇన్ని రోజులు విధ్వంసాలతో సాగిన పాలన ముగిసిం దని, ఇక నుంచి ప్రజలు మెచ్చే విధంగా పాలన సాగుతుందన్నారు. ఈ సమావేశంలో కన్వీనర్ పంపు కొండప్ప, సర్పంచు తిరుపాల్ పాల్గొన్నారు.

03ATP17_03ATP17.qxd 17-06-2024 PM 11:43 Page 1



# మంత్రి సవితతో కురుబ సంఘంరాష్ట్ర నేతలు బేటీ

## - సీఎంకు ధన్యవాదాలు - కురుబ నేతలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని వినతి

అనంతపురం, జూన్ 17 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర కురుబ సంఘం కార్యవర్గం విజయవాడలో బిసి సంక్షేమము టెక్స్ టైల్స్ శాఖ జోలి శాఖ మంత్రి సవితమ్మని విజయవాడలోని స్వగృహంలో రాష్ట్రం అధ్యక్షులు భోరంపల్లి ఆంజినేయులు ఎన్నికల కమిటీ అధ్యక్షులు ఈశ్వరయ్య గౌరవాధ్యక్షులు వీకోట నాగభూషణ వర్కింగ్ప్రెసిడెంట్ అడ్వకేట్ మురళీమోహన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మదనపల్లిరెడ్డి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రెడ్డి శేఖర్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మొదలైన వారితోపాటు ఇతర కార్యవర్గ సభ్యులు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో కురుబలు దాదాపు 30 లక్షల జనాభా ఉన్నా మని మా జనాభాను గుర్తించి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు 2024మేలో జరిగిన ఎన్నికల్లో హిందూపురం పార్లమె ంట్ స్థానాన్ని బికె.పార్థసారధికి కర్నూల్ పార్లమెంట్ స్థానాన్ని పంచలింగాల నాగరాజుకి పెనుకొండ ఎమ్మెల్యే స్థానాన్ని సవితమ్మకి కేటాయి ంచినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో కురుబలంతా తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటామని తెలియజేశారు. అంతేకాక డిసెంబర్ 30వ తేదీ కుప్పం నియోజకవర్గంలో కురుబ సమ్మేళనానికి హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో కురుబలకు ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని టిటిడి బోర్డు మెంబర్‌ను ఒక కార్పోరేషన్ చైర్మన్‌ను, కురువ కార్పోర ఏషన్ చైర్మన్‌ను అవకాశంకల్పిస్తామని, అంతేకాక తిరుమలలో శ్రీశ్రీశ్రీ భక్త కనకదాస పీఠాన్ని ఏర్పాటు చేయడానికి స్థలం ఇస్తామని హామీ ఇచ్చినారని ప్రస్తుతం ఈ హామీలు దయచేసి మాకు అవకాశం కల్పించాలని రాష్ట్ర కురుబ సంఘం కార్యవర్గం మనవి చేసుకుంటామని తెలియజేశారు. అంతేకాక భవిష్యత్తులో జరిగే నామినేటెడ్ పోస్టులను స్థానిక సంస్థల ఎన్నికల్లోను కురుబ వాటా కురువలకు కేటాయించాలని మనవి చేసుకుంటున్నామని రాష్ట్ర కమిటీ తెలిపింది. అంతేకాక జూన్ ఆఖరులో మంత్రి సవితకి ఎంపి బికె.పార్థసారధికి కర్నూలు ఎంపి పంచలింగాల నాగరాజుకి సన్మానం ఏర్పాటు చేస్తున్నామని ఈ సన్మాన కార్యక్రమానికి కురుబలంతా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



మంత్రి సవితతో మాట్లాడుతున్న కురుబ సంఘం నేతలు

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ పార్థనలు

ఓబుళదేవరచెరువు,

జూన్ 17, ప్రభాతవార్త : మండలంలోని పలు గ్రామాల్లో ముస్లింలు సోమవారం భక్తిశ్రద్ధలతో బక్రీద్ పార్థనలు జరుపుకున్నారు. కొండకమర్ల, ఓడిసి, గౌనిపల్లి, కుంట్లపల్లి తదితర గ్రామాల్లోని ఈ ద్గాల వద్దకు ముస్లిం సోదరులు ఉదయమే చేరకుని ప్రత్యేక సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మతపెద్దలు బక్రీద్ పండుగ త్యాగనిరతికి ప్రతీకగా నిలుస్తుం దన్నారు. బక్రీద్ పండుగ యొక్క విశిష్టతను చాటిచెప్పారు. అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు చెప్పుకున్నారు.



ఈద్ ముబారక్ చెప్పుకుంటున్న చిన్నారులు

## ఘనంగా గంగమ్మ ప్రాణప్రతిష్ట



నూతనంగా ప్రాణప్రతిష్ఠ చేసిన గంగమ్మ తల్లి మూల విరాట్



ప్రత్యేక రంగులతో రూపు దిద్దిన గంగమ్మ తల్లి దేవస్థానం

నల్లచెరువు, జూన్ 17, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లి గ్రామంలో గ్రామప్రజల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించబడిన శ్రీ గంగమ్మ తల్లి దేవస్థానం నందు గత నాలుగు రోజుల నుండి ప్రత్కేక పూజలు, హోమాలు, ప్రత్యేక కార్యక్ర మాలతో గంగమ్మ అమ్మవారి విగ్రహప్రతిష్ట కార్యక్రమాలను గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ పుజా కార్యక్రమంలో ముఖ్య కార్యకర్తగా గ్రామ పెద్దలు దాదం శివారెడ్డి, శ్యామలమ్మ దంపతులచే పూజా కార్యక్రమాలను నిర్వహించి పురోహితులచే ప్రాణప్రతిష్ఠ నిర్వహించారు. ఉదయం నుండే ప్రతి ఒక ఇంటినుండి మహిళలు అమ్మవారికి ఒక బిందె పసుపు, కుంకుమ జలాలతో,కలిశాలతో గంగమ్మకు జలాభిషేకాలు, మంగళ స్నానాలు నిర్వహించారు. ఇంటింటి నుండి తెచ్చిన నైవేద్యాలు, పసుపు, కుంకు మలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనమి చ్చారు. నేటి నుండి 41 రోజులు పాటు గంగమ్మ తల్లికి రోజువారి పూజలు నిర్వహిస్తారని గ్రామ ప్రజలు తెలిపారు. అమ్మవారి ప్రాణప్రతిష్ఠకు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## అనుమానాస్పద స్థితిలో యువతి మృతి

ఓబుళదేవరచెరువు, జూన్ 17, ప్రభాతవార్త : మండలంలోని చౌడంపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ కుమార్తె ప్రమీల(16) అను యువతి అనుమానాస్పదంగా మృతి చెందినట్లు ఎస్సై వంశీకృష్ణ తెలియచే శారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు ప్రమీల తరచూ మొబైల్ ఫోన్‌లో ఇతరులతో మాట్లాడుతుండేదన్నారు. ఆదివారం సాయంత్రం ప్రమీల మొబైల్‌లో మాట్లాడటాన్ని గమనించి తండ్రి మందలించాడన్నారు. దీంతో ప్రమీల తీవ్ర మనస్థాపానికి గురై ఇంటి నుండి బయటకు వెళ్లిందన్నారు. ఎంతసేపటికి ఇంటికి తిరిగి రాకపోవడంతో చుట్టపక్కల వెతికినా కన్పించలేదన్నారు. తల్లిదండ్రులు, బంధువులు సోమ వారం తెల్లవారు జామున గ్రామ సమీపంలోని నీటి కుంటలు, చెక్‌డ్యాంలలో గాలించగా సమీపంలోని చెక్‌డ్యాంలో పడి ప్రమీల శవమై కనిపించి ందన్నారు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం కొరకు కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై వెల్లడించారు.



మృతి చెందిన ప్రమీల

## ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు

తనకల్లు,

జూన్ 17, ప్రభాతవార్త:

ముస్లింల రెండో ముఖ్యమైన పండుగైన బక్రీద్‌ను మండలంలోని ముస్లిం మైనార్టీ సోదరులు ఘనంగా నిర్వహిం చుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం మండల పరిధిలోని కొక్కంటి క్రాస్‌లోని ఈద్గా దగ్గరకు వేల మంది ముస్లిం సోదరులు వెళ్ళి అక్కడి ప్రార్థనలు చేసి అలాహ్‌ను వేడుకున్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా కుటుంబంలో మృతి చెందిన వారి సమాధులను అలంకరించి వారికి ఇష్టమైన దుస్తూలు, భోజనం వంటివి అక్కడ ఉంచడం జరిగింది. ఇలా చేయడం వల్ల స్వర్గంలో ఉన్న వారు వాటిని స్వీకరిస్తారని వారి నమ్మకం. వారి ఇళ్ళ దగ్గర పొట్టేలు, మేకపోతులు అలాల్ నిర్వహించి వంటకాలు చేసి వారి సోదరుల ఇళ్ళకు, మాంసాన్ని పంపించి బక్రీద్ పండుగను సంతోషంగా నిర్వహించుకున్నారు.



కొక్కంటి క్రాస్‌లో ఈద్గా వద్ద ప్రార్థనలు చేసుకుంటున్న ముస్లిం సోదరులు

## ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన అసనాపురం చంటి, జానకిరామ్

తనకల్లు, జూన్ 17, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖామంత్రి వై.సత్యకుమార్‌ను తనకల్లు మండల బీజేపి ఏబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు అసనాపురం చంటీ, నేసే జానకిరామ్‌లు తిరుపతిలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజే యడం జరిగింది. వై.సత్యకు మార్ ధర్మ వరం నియోజకవర్గం నుండి ఎమ్మె ల్యేగా పోటీ చేసి అత్యధిక మెజార్టీ తో గెలుపొందారు. ఈ సందర్భ ంగా అసనాపురం చంటీ, జానకి రామ్‌లు మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖమంత్రిగా వై.సత్యకుమార్ ఈ రోజు పదవీ బాధ్యతలు చేపట్టడంతో బీజేపి నాయకులు, కార్యకర్తలు సంతోషంగా వ్యక్తం చేశారు.



వై. సత్యకుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న చంటీ, జానకిరామ్‌లు

## త్యాగానికి ప్రతీక బక్రీద్

ముదిగుబ్బ, జూన్ 17 ప్రభాతవార్త

భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముదిగుబ్బ మండలంలోని ముస్లిం సోదరులు స్థానిక కదిరి రోడ్డులో వున్న ఈద్గా మైదానం, పుట్టపర్తి రోడ్డులోని మరో ఈద్గా మైదానంలో ముస్లింసోదరులు వందలాది మంది సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మతపెద్దలు మాట్లాడుతూ త్యాగానికి, స్నేహానికి ప్రతిరూపంగా బక్రీద్ పండుగను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బక్రీద్ పండుగ త్యాగానికి నిదర్శనమని పండుగ విశిష్టతను మతపెద్దలు వివరించారు.

## డాక్టర్ బత్తల హరిప్రసాద్ రూ. 25వేలు ఆర్థిక సహాయం

నల్లచెరువు, జూన్ 17, ప్రభాతవార్త:

మండల పరిధిలోని రాగన్నగారిపల్లికి చెందిన మదన్‌మోహన్‌రెడ్డి ఆదివారం బెంగుళూరులో ద్విచక్రవాహనంలో వెళుతుండగా గుర్తు తెలియనివానం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం మదన్‌మోహన్‌రెడ్డి పరిస్థితి విషమంగా ఉందని, సర్జరీ కోసం రూ. 15లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్‌లు చెప్పారు. ఈ విషయాన్ని వైసిపి రాష్ట్ర బిసి విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ ఫేస్‌బుక్‌లో చూసి తన వంతు సహాయంగా ఫోన్‌పే ద్వారా రూ. 25వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది.

## స్కూటీ చోరీ

ముదిగుబ్బ, జూన్ 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఇండియన్ బ్యాంకు ఎదురుగా వున్న చింతల రాయుడు బిల్డింగ్ వద్ద పార్కింగ్ చేసిన స్కూటీని గుర్తుతెలియని వ్యక్తి చోరీ చేశాడు. ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో చోరీకి పాల్పడినట్లు అక్కడ ఏర్పాటు చేసిన సిసి కెమెరాల్లో రికార్డు అయినట్లు స్థానిక స్కూటీ యజమాని చింతలరాయుడు తెలిపారు. అయితే ముందురోజు రాత్రి కూడా ఇదే పట్టణంలో స్థానిక పుట్టపర్తి క్రాస్‌లో వున్న ఒక సెల్‌పాయింట్‌లో చోరీ జరిగినట్లు కూడా పోలీసులకు తెలియచేశారు. రెండు రోజులుగా ఇలాంటి చోరీలు జరుగుతుండడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. గతంలో కూడా ఇదే పట్టణంలో మోటర్‌సైకిళ్ల చోరీకి గురైనట్లు వాహన యజమానులు తెలిపారు. దీనిపై పోలీసులు చర్యలు చేపట్టి చోరీలు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించి న్యాయం చేయండి

పుట్లూరు,

జూన్ 17 ప్రభాతవార్త

మండలంలోని కోమటికుంట్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాసులునాయుడు సోదరుడైన తిరుపతినాయుడు విద్యుత్‌షాక్‌తో మృతి చెందాడు. దీంతో మండల తేదే పా నాయ కులు కులశేఖర్‌రెడ్డి (బాబు), రామచంద్రనాయుడు, ఎల్‌కె చెన్నారెడ్డి, శ్రీనివాసులు నాయు డు సోమవారం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని కలిసి మృతుని కుటుంబానికి సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు మంజూరు చేయించి న్యాయం చేయాలని వారు కోరారు.



ఎమ్మెల్యేని కలిసిన తేదేపా నాయకులు

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

యాడికి, జూన్ 17 ప్రభాతవార్త

మండలంలోని యాడికి, రాయలచెరువు గ్రామాల్లో సోమవారం ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముస్లింలు ఉదయం ఆయా మసీదు ప్రాంగణాల నుండి స్మరిస్తూ ప్రత్యేక ప్రార్థన చేస్తూ ఈద్గా మైదానాన్ని చేరుకున్నారు. హాజరైన భక్తులకు ఉద్దేశించి మతగురువులు ప్రత్యేకంగా బక్రీద్ పర్వదిన విశిష్టతను తెలియచేశారు. సహనశీలత, త్యాగనిరతి, పాపభీతి, వాగ్దానపాలన, దైవదేశపాలన లాంటి అనేక సుగుణాలను మానవులకు ఉద్బోదించారని, మానవ సమానత్వానికి విశ్వమానవ సౌభాతృత్వానికి పూలబాటలు పరిచి సమాజానికి ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలని మతగురువులు బోధించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తదనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు ఈద్ ముబారక్ అంటూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింల

## మంత్రికి ఘనస్వాగతం

యల్లనూరు,

జూన్ 17 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి పయ్యావుల కేశవ్‌కు సోమవారం జిల్లా సరిహద్దు గుత్తి మండలం బాట సుంకులమ్మ దేవాలయం వద్ద యల్లనూరు మండల టిడి పి నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కేశవ్‌ను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దొడ్లో రామాంజినేయులు, జిల్లా బిసి సెల్ కార్యదర్శి దొడ్లో హనుమంతు, టిడిపి నాయకులు పాపారాయుడు, దొడ్లో హనుమయ్య, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి పయ్యావుల కేశవ్‌కు గజమాలతో స్వాగతం పలుకుతున్న తేదేపా నాయకులు

## ఈ నెల 20న నల్లచెరువులో ఉచిత వైద్యశిబిరం

నల్లచెరువు, జూన్ 17, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని సాయిబాబా గుడి ట్రస్ట్ నందు ఈ నెల 20.06.2024తేదిన మదనపల్లికి చెందిన శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ ప్రశాంత్ నగంలో ఉండే ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ బాలకిషోర్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుంది. ఈ ఉచిత వైద్యశిబిరం నందు షుగర్, బీపి, ఈసిజి, 2డి ఎకోపరీక్షలు ఉచితంగా చేస్తారని వారని ట్రస్టువారు తెలియజేశారు. కావున నల్లచెరువు మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సాయిబాబా ట్రస్ట్ వారు తెలియజేశారు.

## రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు తొలగింపు

పుట్లూరు,

జూన్ 17 ప్రభాతవార్త

మండలంలోని బాలాపురం నుండి నారాయణరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లే రహదారికి ఇరువైపులా కంపచెట్లు పెరిగి పోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఎమ్మెల్యే బండారు శ్రావ ణిశ్రీ ఆదేశాల మేరకు కోమటి కుంట్ల గ్రామానికి చెందిన తెలు గుదేశం పార్టీ మండల నాయకులు చవ్వా కులశేఖర్‌రెడ్డి తన సొంత ఖర్చుతో జెసిబిని ఏర్పాటు చేయించి రోడ్డుకు ఇరువైపులా వున్న కంపచెట్లను తొల గించారు. దీంతో వాహనచోదకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డిపల్లి రామమునిరెడ్డి, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.



జెసిబితో ముళ్లపొదలను తొలగిస్తున్న దృశ్యం

# కర్ణాటక వార్తలు

## చిక్కమగళూరు జిల్లాలో ఇందిరాక్యాంటీన్లను ప్రారంభించాలి :

చిక్కమగళూరు, జూన్17 ,ప్రభాతవార్త ప్రతినిధి : మల్నాడు ప్రాంతంలోని చిక్కమగళూరు జిల్లాలో గ్రామాల నుంచి పట్టణాలకు వచ్చి చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం ప్రభుత్వం మరిన్ని ఇందిరా క్యాంటీన్లు తెరవాలని వి ద్యార్థులు డిమాండ్ చేశారు. ఈమే రకు సోమవారం చిక్కమగళూరు పట్టణంలో ని ఇందిరా క్యాంటీన్‌కు హాజరైన విద్యార్థులు సర్కారు చౌకధరలకు టిఫిన్‌భోజనం అందిస్తుంది.జిల్లాలో ఏడుచోట్ల ఇందిరా క్యాంటీన్లు ఉన్నాయి. వీటిల్లో నిత్యం తలా 1500మంది హాజరై భోజనం తింటున్నారు.పల్లెల నుంచి తాలూకా కేంద్రా ల్లోని కాలేజీ లకు హైస్కూళ్లకు చదువుకునేందుకు వచ్చే విద్యార్థులకు తక్కువ ఖర్చుతో ఆహారం అందిస్తే మేలని చెప్పారు. విద్యార్థులు పల్లెల నుంచి పట్టాణాల్లో చదువుకునేందుకు ఉచిత బస్సుప్రయాణం కల్పించిన సిద్దరామయ్య సర్కారు పట్టణాల్లోను పేద విద్యార్థులు చదివే సర్కారు కళాశాలల సమీపంలో ఇందిరా క్యాంటీన్ల తెరిచి చౌకధరలకు ఆహారాన్ని అందించాలని మనవి చేశా రు.జిల్లా ఇంఛార్జీ మంత్రి కెజె.జార్జి ఈమేరకు చిక్కమగళూరు జిల్లాలో మరి న్ని ఇందిరా క్యాంటీన్లు తెరిచేందుకు అనుమతులు ఇవ్వాలని మనవి చేశారు.



చిక్కమగళూరులో ఇందిరాక్యాంటీన్ లో భోజనం తింటున్న విద్యార్థులు.

## పెట్రోల్ ధరలపెంపు రద్దు చేసేవరకు పోరాటం ఆగదు : బిజెపి విజయేంద్ర

.బెంగళూరు, జూన్ 17,ప్రభాతవార్త ప్రతినిధి : సిద్దరామయ్య సర్కారు పెంచిన పెట్రోల్‌ధరలను రద్దు చేసేవరకు బిజెపి ఆందోళన విరమించబోమని ఆ పార్టీ అధ్యక్షుడు బివై.విజయేంద్ర చెప్పారు.ఆయన సోమవారం బెంగళూరు స్వాతంత్ర ఉద్యానవనంలో జరిగిన పెట్రోల్ ధరల నిరసన ఆందోళనలో పాల్గొని సభలో మాట్లాడారు. సిద్దరామయ్య సర్కారు అధికా రంలోనికి వచ్చిన రోజు నుంచి వివిధ రకాల పన్నులను పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు.తాజాగా పెట్రోల్ ఢీజిల్ ధరలను పెంచి సామాన్యులపైన భారం వేశారు.ఈ ధరలపెంపు రద్దు చేసే వరకు బిజెపి శాసనసభలోను బయట ఆందోళనలు జరుపుతుందని చెప్పారు. కర్ణాటకలో అమలుచేస్తున్న అయిదు గ్యారంటీ పథకాలకు నిధులు చాలకపోవటంతో పెట్రోల్ ధరలు పెంచారని ఆరోపించారు.విద్యుత్ ధరలు పెంచారు.తాగునీటి ధరలు పెంచారు.ఇపుడు ఇంధన ధరలు పెంచి రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పాలన రుచి చూపుతున్నారని విమర్శించారు.సభలో శాసనసభ ప్రతిపక్ష నాయకుడు ఆర్.అశోక్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు బెంగళూరులో ఎద్దులబండిపైన వచ్చిన బిజెపి నాయకులు పెట్రోల్ పెంపు వలన ఇక సామాన్యులు పాత రోజుల్లో మాదిరిగా ఎద్దుల బండ్లపై తిరిగే పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. ఇదే మాదిరిగా విజయపుర, శివమొగ్గ, తుమకూరు,మండ్య,మైసూరు జిల్లాల్లో ఆందోళనలు జరిగాయి.



బెంగళూరు ఫ్రీడంపార్కులో జరిగిన బిజెపి నిరసన సభలో మాట్లాడుతున్న పార్టీఅధ్యక్షుడు బివై.విజయేంద్ర

## కేంద్ర సర్కారు మావాటా నిధులు ఇస్తే పెట్రోల్ దేనికి పెంచుతాను : సిద్దరామయ్య.

బెంగళూరు, జూన్ 17,ప్రభాతవార్త ప్రతినిధి : కేంద్ర సర్కారు కర్ణాటకకు న్యాయంగా రావాల్సి న నిధుల వాటాను మంజూరు చేస్తే తాను దేనికోసం పెట్రోల్ ధరలు పెంచుతానని సిఎం సిద్దరామయ్య ప్రశ్నించారు. ఆయన సోమవారం తన గృహ కార్యాలయం కృష్ణాలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.15వ కేంద్ర ఆర్థిక సంఘం కర్ణాటకకు లక్షా 87వేల కోట్ల రూపాయల నిధులను నిలిపివేసిందని ఆరోపించారు.కర్ణాటక నుంచి పెద్ద ఎత్తున జీఎస్టీ,సెస్,ఆదాయపన్నులను వసూలు చేస్తున్న కేంద్ర సర్కారు గత అయిదు సంవత్స రాల్లో రాష్ట్రానికి న్యాయంగా రావాల్సి న వాటా నిధులను ఇవ్వకుండా మొండిచెయ్యి చూపిందని ఆరోపించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు నిధులను సేకరించేందుకు ఉన్న ఆదాయవనరుల నుంచి కాస్తాం త పన్నులు పెంచామని స్పష్టీకరించారు.పెట్రోల్ ధరల పెంపు ఇతర రాష్ట్రా లతో పోలిస్తే ఇక్కడ తక్కువగా ఉందని అంకెసంఖ్యలతో వివరిం చారు.నరేంద్రమోదీ రెండో సారి ప్రధాని అయ్యాక పెట్రోల్ ధరలను 100 రూపాయల వరకు పెంచారని ఆరోపించారు. క్రూడాయిల్ ధరలు తక్కువ గా ఉన్నపుడు కూడా కేంద్ర సర్కారు వాహన దార్ల జేబుల నుంచి పెద్దమొత్తంలో పెట్రోల్ ధరల పెంపు పేరిట సొమ్మును కొల్లగొట్టిందని ఆరోపించారు.పెట్రో ధరల పెంపుగురించి బిజెపి ఇక్కడ ఆందోళన చేసే బదులు కేంద్రంలో ఆందోళన జరిపితే మంచిదని హితవు పలికారు.రాజ్యం నుంచి గతంలో ఎన్నికైన 25మంది బిజెపి ఎంపీలు ఏనాడు కర్ణాటకలో ఉన్న సమస్యల పట్ల నోరు విప్పలేదని ఆరోపించారు.నిధుల కేటాయింపుల్లో జరుగుతున్న అన్యాయం గురించి ఆ 25మంది ఎంపీలు ఏనాడు మోదీని ప్రశ్నించలేదని అన్నారు.రాజకీయ లాభం కోసం ఇపుడు బిజెపి పెట్రోధరల నిరసనల ఆందోళనలు నిర్వహిస్తుందని ఆరోపించారు.కేంద్ర సర్కారు కర్ణాటకు సక్రమంగా నిధులు మంజూరు చేస్తే తాను పెట్రోల్ ధరల పెంపుచేసే పరిస్థితి ఎదురయ్యేది కాదన్నారు.



మాట్లాడుతున్న సిఎం

## నంజనగూడులో బార్ తాళాలు పగలగొట్టి నగదు చోరీ చేసిన దుండగులుః

మైసూరు,జూన్17,ప్రభాతవార్త ప్రతినిధి ःమైసూరు జిల్లా నంజనగూడు పట్టణంలో ఆదివారం రాత్రి హుల్లహళ్లిలోని గిరీష్ అనే వ్యాపారికి చెందిన బార్ తాళాలు బద్దలు గొట్టిన దుండగులు బార్‌లోని క్యాష్‌బాక్సు నుంచి 97 వేల రూపాయల నగదు దోచుకుని పరారయ్యారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు కొందరు దుండగులు బార్ వద్ద కాపలా కాచి బారు మూసివేసిన తరువాత నగదు చోరీకి పాల్పడ్డారని చెప్పారు.ఈమేరకు హుల్లహళ్లిలో కేసు నమోదు అయ్యింది.

## మైసూరులో ఈతకు వెళ్లిన ఇద్దరు యువకులు మృతిః

మైసూరు,జూన్17,ప్రభాతవార్తప్రతినిధి ःమైసూరులో సోమవారం సాహుకారన హుండి చెరువులో సోమవారం ఉదయం ఈతకొట్టేందుకు వెళ్లిన ఇద్దరు యువకులు చెరువులో మునిగి మృతి చెందారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలవాల సమీపంలోని చెరువులో ఈత కొట్టేందుకు వెళ్లిన బాలు,దర్శన్ అనే యువకులు చెరువులోని బురదలో చిక్కుకుని మృతి చెం దారు.పోలీసులు ఈతగాళ్లను పిలిపించి ఇద్దరు యువకుల మృత దేహాల ను చెర్లోనుంచి బయటకు తీయించారు.ఈమేరకు ఇలవాల పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది.

## మంత్రి సత్యకుమార్‌ను కలిసిన రుద్రశక్తి సొసైటీ ప్రతినిధులు

తాడిపత్రిఅర్బన్,

జూన్ 17 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రిగా బాధ్య తలు చేపట్టిన సత్య కుమార్ యాదవ్‌ను అమరావ తిలోని వెలగపూడి సచివాల యంలోని ఐదవ బ్లాక్‌లో తాడిపత్రికి చెం దిన రుద్రశక్తి అర్బన్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వ్యవస్థా పకులు భీమిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి, సభ్యులు అరవింద్, లింగారెడ్డి, తిరుమలరావు తదితరులు మర్యాద పూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సన్మానించి శ్రీవేం కటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందచేశారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సత్యకుమార్‌యాదవ్‌ను అభినందిస్తూ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి సమాజానికి ఉన్నతమైన సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.



మంత్రి సత్యకుమార్‌ను సన్మానిస్తున్న శివప్రసాద్‌రెడ్డి

## యల్లనూరులో ఘనంగా బక్రీద్ వేడుకలు

యల్లనూరు,

జూన్ 17 ప్రభాతవార్త

యల్లనూరు మండల వ్యాప్తంగా సోమవారం ముస్లిం సోదరులు బక్రీద్ వేడుకలను ఘ నంగా జరుపుకున్నారు. ఉద యాన్నే ముస్లిం సోదరులు మండల కేంద్రం లోని కోడు మూర్తి వెళ్లే దా రిలో వున్న ఈద్గా వద్ద మత గురువు అశ్లాం ఖురాన్ చదివి వినిపించారు. బక్రీద్ పండుగ యొక్క విశిష్టతను తెలియచేశారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

## తుమకూరు జిల్లాలో కేంద్రమంత్రి కుమారస్వామి పర్యటన :

తుమకూరు,జూన్17,ప్రభాతవార్త ప్రతినిధి : కర్ణాటక సర్కారు నిధుల సేకరణ పేరిట పెట్రోల్ ధరలు పెంచి పేదలపై భారం మోపిందని కేంద్ర మంత్రి హెచ్‌డి.కుమారస్వామి చెప్పారు.ఆయన సోమవారం తుమ కూరు జిల్లాలో కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలి సారిగా పర్యటించారు. అంతకు ముందు కు మారస్వామిని శిరాగేట్ వద్ద తుమ కూరు జిల్లా జెడిఎస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున హాజరై కొబ్బరి కాయ కురిడీల బారీ హారం వేసి స్వాగతం పలికారు.తుమకూరు జిల్లాలోని రైతాంగాన్నిఆదుకునేందుకు తన వంతు సాయం అందిస్తామని కుమార స్వామి చెప్పారు.లోక్‌సభ ఎన్నికలు ముగిసిన వెంటనే సిద్దరామయ్య సర్కా రు పేదలపై పెట్రోఛార్జీలు పెంచి కష్టాల్లోకి నెట్టిందన్నారు.పెట్రోల్ ఢీజిల్ ధరల పెంపు వలన దూర ప్రాంతాలకు నిత్యావసర వస్తువులు రవాణా చేయాలంటే ధరలు పెంపు అనివార్యం అవుతుందని చెప్పారు. పెట్రోల్ ధర ల పెంపు వలన రవాణా వాహనాల్లో సరుకు తరలించేందుకు పెద్దఎత్తున ఛార్జీలు భరించాల్సి వస్తుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపు లేకుండా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వలన ఆర్థికస్థితి సంకటంగా మారిందని ఆరోపించారు. ఆతరువాత కుమారస్వామి సిద్దగంగ మఠాన్ని సందర్శించి పూజ్య శివకుమారస్వామి స్మారకాన్నికి నమస్కరించి గౌరవం సమర్పించారు.ప్రస్తుతం మఠాధిపతి సిద్దలింగస్వామి ఆశీర్వాదం పొందారు. కుమారస్వామి వెంట ఆయన తనయుడు నిఖిల్ కుమారస్వామిహా జరయ్యారు.



మఠాధిపతి సిద్దలింగస్వామి ఆశీర్వాదం పొందుతున్న కుమారస్వామి

## రేణుకాస్వామి హత్య కేసులో దర్శన్ మిత్రుడు యాక్టర్ చిక్కణ్ణను విచారణ జరిపిన పోలీసులుః

బెంగళూరు,జూన్17,ప్రభాతవార్త ప్రతినిధి : రేణుకాస్వామి హత్యకేసులో కన్నడ హాస్యనటుడు చిక్కణ్ణను బెంగళూరు పోలీసులు సోమవారం విచారణ జరిపారు.రేణుకాస్వామిని దర్శన్ అనుచరులు హత్య చేసిన రోజు మధ్యాహ్నం వారంతా ఒక బార్‌లో విందు చేసుకున్నారని దాంట్లో చిక్కణ్ణ కూడా పాల్గొన్నాడని సమాచారం అందటంతో నగర పోలీసులు అతడిని ఇవాళ స్టేషన్‌కు పిలిపించి విచారణ జరిపి సమాచారం సేకరించారు. రేణుకాస్వామి హత్యకేసులో ఇప్పటివరకు సినీహీరో దర్శన్ చేరి అతడి 20 మంది సహచరులను నగరపోలీసులు బంధించారు.దర్శన్ అతడి అనుచరులు ప్రస్తుతం బెంగళూరు పోలీసుల కస్టడిలో ఉన్నారు.

## బెంగళూరు సబర్బన్ రైల్ ప్రాజెక్టు నిర్మాణం వేగమంతం చేసేందుకు టెక్నికల్ కమిటీ వేస్తాం : రైల్వే సహాయ మంత్రి సోమణ్ణ.

బెంగళూరు,జూన్17,ప్రభాతవార్త ప్రతినిధి : బెంగళూరులోని ట్రాఫిక్ రద్దీ నివారించేందుకు ఉద్దేశించిన బెంగళూరు సబర్బన్ రైలు ప్రాజెక్టు పనులు ముమ్మరం చేసేందుకు ఒక టెక్నికల్ కమిటీ వేస్తామని కేంద్ర రైల్వే సహాయ మంత్రి వి.సోమణ్ణ చెప్పారు .ఆయన సోమవారం బెంగళూరు శివాజీ నగర్ కంటోన్మెంట్ రైల్వేస్టేషన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.కేంద్ర సహాయ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత బెంగళూరుకు తొలిసారి వచ్చి రైల్వే పనుల గురించి సమీక్షలు జరిపామని తెలిపా రు.కర్ణాటకలో పలు సంవత్స రాలుగా పెండింగులోఉన్న 9రైలుప్రాజెక్టులను వచ్చే 2026డిసెం బర్‌లోగా పూర్తి చేసేందుకు అన్ని చర్యలుతీసుకుంటామని చెప్పారు.ంాష్ట్రంలో సౌత్‌సెంట్రల్ రైల్వేలో 6చోట్ల డబ్లింగ్ పనులు జరుగుతున్నాయి. వీటిని వేగమంతం చేసి పూర్తిచేసేందుకు అధికారులు పనిచేయాలని కోరారు. పలుచోట్ల రైల్వే అండర్‌బ్రిడ్జిలు రైల్వే ఓవర్‌బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగు తున్నాయి.శాఖ అధికారులతో రివ్యూచేసి వీటిపనులు ముమ్మరం చేస్తామ న్నారు.బెంగళూరు సబర్బన్ రైలు ప్రాజెక్టు కొత్త టెక్నికల్ కమిటీ 15రోజుల్లో నియమిస్తామని నూతన కేంద్రమంత్రి వి.సోమణ్ణ చెప్పారు.సమావేశంలో రైల్వేఉన్నతాధికారులు పాల్గొన్నారు.



బెంగళూరులో సోమవారం విలేకరుల సమావేశం లోమా ట్లాడుతున్న కేంద్ర రైల్వే సహాయమంత్రి వి.సోమణ్ణ.

## పెట్రోల్ ధరల పెంపును నిరసిస్తూ శివమొగ్గలో బిజెపి ఆందోళన : నిరసన ఆందోళనలో పాల్గొన్న బిజెపి మాజీ ఎంఎల్సీకు గుండెపోటు మృతి

ःశివమొగ్గ,జూన్17,ప్రభాతవార్త ప్రతినిధి : కర్ణాటకలో పెట్రోల్ ధరల పెంపును నిరసిస్తూ ప్రతిపక్షం బిజెపి సోమవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఆందోళ నల్లో అపశృతి దొర్లింది.ఒక విషాద సంఘటన చోటుచేసుకుం ది.శివమొగ్గ పట్టణంలో ఇవాళ ఉదయం అక్కడి గోపీ సర్కిల్ వద్ద శివమొగ్గ నగర బిజెపి నిర్వహించిన పెట్రోల్ ధరల పెంపు నిరసన ఆందోళనలో పాల్గొన్న స్థానిక నాయకుడు మాజీ ఎంఎల్సీ భానుప్రకాష్ ఆందోళనలో ఉండగానే తీవ్రమైన గుండెపోటుకు గురై స్థలంలో కూలబడిపో యారు.ఆయన్ని చికిత్స కోసం సమీపంలోని ప్రవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడ భానుప్రకాష్ మృతి చెందారు.పెట్రోధరల నిరసన ఆందోళనలో పాల్గొన్న బిజెపి కార్యకర్తలు తమ ప్రియతమ నాయకుడి మృతి వారిని కలచివేసింది.ఈయన కర్ణాటక బిజెపిలో సీనియర్‌లీడర్‌గా చిరపరిచితులు.



శివమొగ్గలో సోమవారం బిజెపి ఆందోళనలో పాల్గొన్న మాజీ ఎంఎల్సీ.

